# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**శంకర్‌పల్లి మండ పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం**

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 3 : ఎడతెరిపిలే కుండా కురిసిన వర్షాలకు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టడంలో అధికారులు అంకిత భావంతో పని చేస్తూ అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య హాజరై మాట్లాడారు. మోకిలా పరిధిలో పలు చోట్ల ఇండ్లలోకి వర్షం నీరు నిలువడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వరద సహాయక చర్యలు, సమస్య పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, పంట నష్ట పరిహారం తదితర అంశాలపై అధికారులతో మాట్లాడి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. నాలాలు, కుంటలను యథా తథ స్థితికి తీసుకురావాలని ఇరిగేషన్, హెచ్ ఎండీఏ అధికారులకు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో చేవెళ్ల ఆర్డీవో సాయిరాం, ఎంపీడీవో వెంకయ్య, తహసీల్దార్ సురేందర్, ఇరిగేషన్ డీఈ పరమేశ్, ఏఈ, ఎంపీవో, వరద ముంపునకు గురైన కాలనీల అసోసియేషన్ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

**ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు**

పరిశ్రమ వలన ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని, ఇబ్బందులు తలలెత్తితే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న మెరైన్ ఫుడ్స్ అండ్ ఫీడ్స్ పరిశ్రమ నుంచి వెలువడుతున్న దుర్వాసన, కాలుష్యంతో గ్రామ ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే యాదయ్య మంగళవారం గ్రామస్తులతో కలిసి పరిశ్రమను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిశ్రమనుంచి వెలువడుతున్న దుర్వాసనతో గ్రామంలో ఉండలేని పరిస్థితి నెలకొంటున్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే యాదయ్య పరిశ్రమ నిర్వాకులకు సమస్య పునరావృతం కాకుండా సమస్య పరిష్కరించాలని, లేని పక్షంలో తాము చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆలంపల్లి వీరేందర్‌రెడ్డి ఉన్నారు.

మన్నెగూడలో వాహనాల తనిఖీని పరిశీలిస్తున్న మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి

యాచారం మండలం గాండ్లగూడ వద్ద సాగర్ రహదారిపై వాహనాలు తనిఖీలు చేస్తున్న మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహింపట్నం ఏసీపీ కేవీపీ రాజు, సీఐ నరసింహారావు

# అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

**మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ**

**యాచారంలో విస్తృతంగా వాహనాల తనిఖీ**

యాచారం, సెప్టెంబర్3: అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయనున్నట్లు మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ అన్నారు. రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలోని గాండ్లగూడ గేటు వద్ద హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో, యాచారం పోలీస్‌స్టేషన్ వద్ద యాచారం సీఐ శంకర్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం వేర్వేరుగా ఏకకాలంలో నాగార్జున సాగర్– హైదరాబాద్ ప్రధాన రహదారిపై విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అక్రమంగా మద్యం, గంజాయి, పశువులు, రేషన్ బియ్యం, ఇసుక తదితర వస్తువుల రవాణాపై పోలీసులు నిఘా పెట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చలాన్లు విధించారు. వాహనాల తనిఖీలను మహేశ్వరం డీసీపీ సత్యనారాయణ, ఇబ్రహింపట్నం ఏసీపీ కేవీపీ రాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ.. అక్రమ రవాణాను ఉపేక్షించేదిలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి యాచారం మీదుగా హైదరాబాద్‌కు అక్రమ రవాణా కొనసాగుతందన్నారు. ఇటీవలే గంజాయి రవాణాను పోలీసులు అడ్డుకున్నట్లు ఆయన తెలిపారు. అనుమతులు లేకుండా పశువులు, ఇసుక, మద్యం రవాణా చేపడుతున్నారని, వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. అక్రమ రవాణా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్, పోలీస్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏసీపీ రాజు మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ రహదారిపై రాకపోకలు సాగించే వాహనాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మాల్ బార్డర్ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ ఎస్ఐ నరేష్, యాచారం ఎస్ఐ మధు, గోపాల్, సత్యనారాయణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

**మన్నెగూడలో పోలీసుల తనిఖీ**

తుర్కయాంజాల్ : గణేష్ ఉత్సవాల నేపథ్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. మంగళవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి మన్నెగూడ సాగర్ ప్రధాన రహదారిపై ఆదిభట్ల పోలీసులు తనిఖీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి మన్నెగూడలో కొనసాగుతున్న వాహనాల తనిఖీ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిషేధిత వస్తువులను సరఫరా చేసినట్లైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదిభట్ల ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్‌రెడ్డి, ఎస్ఐలు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలి

**ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి**

ఆదిబట్ల, సెప్టెంబర్ 3: వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాదర్‌గుల్ లోని తోట జంగారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన వినాయక చవితి కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ పార్టీల రాజకీయ నాయకులు, యువజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బడంగ్‌పేట మేయర్ పారిజాత, ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి

షీ టీమ్స్‌పై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ గోపాల్‌రెడ్డి

## మహిళల రక్షణ కోసం షీ టీమ్స్

నందిగామ, సెప్టెంబర్ 3: నందిగామ మండలం తాటిగడ్డతండాలో మంగళవారం యువకులు, కార్మికులకు షాద్‌నగర్ ఏఎస్ఐ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో షీ టీమ్ సేవలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్‌ను ఏర్పాటు చేశారని, మహిళలను ఆకతాయిలు ఇబ్బందులకు గురిచేస్తే 100కు డయల్ చేయాలని, షీ టీమ్స్ వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, భార్గవి, సురేశ్, కృష్ణ పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**పోతుగల్ పంచాయతీ కార్యదర్శి అశోక్**

షాబాద్, సెప్టెంబర్ 3 : ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పోతుగల్ పంచాయతీ కార్యదర్శి అశోక్ సూచించారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైద్యసిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటి జ్వర సర్వే చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి వివరాలు సేకరించి జాబితాను ఉన్నతాధికారులకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున పరిసరాలను వారు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

షాబాద్ మండలం పోతుగల్‌లో వైద్యసిబ్బందితో కలిసి ఇంటింటి జ్వర సర్వే నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి అశోక్

## 13న అవిశ్వాసంపై బలపరీక్ష

**సభ్యులకు చేరిన నోటీసులు**

పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 3: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం అంకం తుదిఘట్టానికి చేరింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్‌పర్సన్ చెవుల స్వప్నపై అదే పార్టీకి చెందిన కౌన్సిలర్లు.. బీఆర్ఎస్, ఇతర పార్టీల మద్దతుతో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అవిశ్వాసం కోరుతూ గత నెలలోనే కలెక్టర్‌ను కలిశారు. తమ మద్దతు కౌన్సిలర్ల సంతకాలతో కూడిన పత్రాలను అందజేశారు. దీనిపై ఇప్పటికే సంతకాల పరిశీలన పూర్తయింది. చైర్‌పర్సన్ మీద ఈ నెల 13న అవిశ్వాసంపై బలపరీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు సభ్యులందరికీ మంగళవారం మున్సిపల్ అధికారులు నోటీసులు అందజేశారు. బలపరీక్షకు హాజరైన సభ్యుల్లో 2/3వ వంతు మద్దతు చూపితే అవిశ్వాసం నెగ్గినట్లేనని పలువురు కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. పూర్తి మెజారిటీ సభ్యులు అవిశ్వాసానికి మద్దతు తెలిపినట్లు చెబుతున్నారు. మొత్తం 24 మంది కౌన్సిలర్లతోపాటు ఓ ఎమ్మెల్సీకి నోటీసులు అందజేసినట్లు తెలుస్తున్నది. చైర్‌పర్సన్ స్వప్నను స్వచ్ఛందంగా రాజీనామా చేయించడం ద్వారా బలపరీక్ష సైతం లేకుండా చేయాలని పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా అవిశ్వాసం ప్రక్రియ ముగియగానే కొత్త చైర్‌పర్సన్‌గా పండుగల జయశ్రీని ఎన్నుకోవడం లాంచనమే కానున్నది.

## ఘనంగా ఉర్సు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 3 : మండల కేంద్రంలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో హజరత్ సయ్యద్ ఇస్మాయిల్ షా ఖాద్రీ దర్గా షరీఫ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉర్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సురక్ష సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గోపిశంకర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఈ ఉర్సు జరుపుకొంటారని తెలిపారు. కార్యక్రమంలో దర్గా కమిటీ పెద్దలు సలీంసాబ్, సయ్యద్ షంశుద్దీన్, యాకూబ్, పాషా, షఫీ, రఫీ, హుస్సేన్, అన్నుబాయ్, ముజఫర్, ఇమ్రాన్, వాజీద్ పాల్గొన్నారు.

## ఆలయాల హుండీ లెక్కింపు

కడ్తాల్, సెప్టెంబర్ 3: మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో కొలువైన మైసమ్మ దేవత, శివాలయం, రామాలయాలకు సంబంధించిన హుండీల్లోని ఆదాయాన్ని, మంగళవారం జిల్లా దేవాదాయ శాఖ అధికారులు లెక్కించారు. రంగారెడ్డి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ టీ.శేఖర్ సమక్షంలో మైసమ్మతల్లి వారి హుండీల లెక్కించిన్నట్లు అధికారులు తెలిపారు. 80 రోజులకు సంబంధించిన ఆదాయాన్ని లెక్కించగా, రూ.15,40,206 ఆదాయం వచ్చిన్నట్లు ఆలయ ఈవో స్నేహలత, ఆలయ ట్రస్ట్ చైర్మన్ శిరోలీపంతూనాయక్ తెలిపారు. హుండీల్లోకి వచ్చిన మొత్తాన్ని కడ్తాల్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్‌లో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టీ రమావత్ శిరోలీపంతూనాయక్, ఈవో స్నేహలత, ఆలయ నిర్వాహకులు ఆర్పీ భాస్కర్‌నాయక్, అరుణ్‌కుమార్, ఆలయ సిబ్బంది యాదగిరి, కృష్ణ, చంద్రయ్య, రాములు, శ్రీనివాస్, నర్సింహగౌడ్, మహేశ్‌గౌడ్, పత్యానాయక్, కృష్ణయ్య, బీబీ చారి, హర్షవర్ధన్, లక్ష్మీనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

మైసమ్మదేవత ఆలయం హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

## ప్రతి కూలికి పనికల్పించాలి

మాట్లాడుతున్న ఏపీడీ సక్రియానాయక్

యాచారం, సెప్టెంబర్3: జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలికి పని కల్పించాలని డీఆర్‌డీవో ఏపీడీ సక్రియానాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేందర్‌రెడ్డి సమక్షంలో జాతీయ ఉపాధిహామీ పథకం పనులపై మంగళవారం ఈజీఎస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో ఏపీడీ సక్రియానాయక్ మాట్లాడుతూ.. జాబ్‌కార్డు ఉన్న ప్రతి 100రోజులు కూలికి పనికల్పించేందుకు కృషి చేయాలన్నారు. కూలీలకు సకాలంలో డబ్బులు వచ్చేలా చూడాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఈసీ శివ శంకర్‌రెడ్డి తదితరులున్నారు.

## పంట సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలి

షాబాద్, సెప్టెంబర్ 3: రైతులు పంట సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ అన్నారు. షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన రైతులకు షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక టీడీఆర్‌జీ-59 తెలంగాణ కంది-3వ రకం విత్తనాలను కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మంగళవారం రైతులు సాగుచేసిన కందిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కంది పంట సాగులో రైతులు సస్యరక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు. ఎరువుల వినియోగం తదితర జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం వారు గ్రామానికి అందించిన సేవల గురించి రైతులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మాధవరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీను, నర్సింహులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన స్కూల్ బస్సు

**తృటిలో తప్పిన ప్రమాదం**

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 3 : రోడ్డుపై వెళ్తున్న స్కూల్ బస్సు అదుపుతప్పి రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లిన ఘటన ఇక్కారెడ్డిగూడ ప్రధాన రోడ్డులో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. చేవెళ్లలోని సిల్వర్ డేల్ ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సులో స్థానికంగా జాలాగూడ, గుండాల, అల్లవాడ, పామెన, ఇక్కారెడ్డిగూడ, చన్వెల్లి, బస్తేపూర్ గ్రామాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు రోజూ బస్సులో పాఠశాలకు వెళ్తుంటారు. ఇదే క్రమంలో మంగళవారం విద్యార్థులతో వెళ్తున్న బస్సు అదుపు తప్పి రోడ్డు పక్కన పొదల్లోకి దూసుకెళ్లడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ సంఘటన సంభవించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పోలీసులు, అధికారులను కోరారు. కాగా, స్కూల్ బస్సుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకపోవడంతో చేవెళ్ల పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కడ్తాల్, సెప్టెంబర్ 3: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం కడ్తాల్ గ్రామ పంచాయతీలో కార్మికులు చేపట్టిన పారిశుధ్య నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ వాన కాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణను పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి

## ఫర్నిచర్ అందజేత

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 3: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని 22వ వార్డు ప్రాథమిక పాఠశాలకు లయన్స్‌క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ స్టార్స్ ఆధ్వర్యంలో నాయకుడు నడికూడ యాదగిరియాదవ్ రూ. 10వేల విలువ చేసే ఫర్నిచర్‌ను మంగళవారం అందజేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్ ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఫర్నిచర్ అందజేసిన యాదగిరియాదవ్‌కు పాఠశాల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోనల్ చైర్మన్ రమేష్, కార్యదర్శి రామచందర్, సభ్యులు అశోక్, మురళీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయురాలు దేవమ్మ, అంగన్‌వాడీ ఉపాధ్యాయుర్లు భారతి, పావని, నాయకులు శ్రీధర్, నర్సింలు, నర్సింలు, కాలనీవాసులు శ్రావణ్‌కుమార్, బాలస్వామి, శ్రీను పాల్గొన్నారు.

## పాఠశాలలో నిర్వహించిన బాలసభలో నాటక ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

కడ్తాల్, సెప్టెంబర్ 3: బాలసభతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని మండల నోడల్ అధికారి జంగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు ఆక్షర జ్యోతి కార్యక్రమంలో భాగంగా బాల సభను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డీఈవో, ఏంఈవో, హెచ్ఎంగా వ్యవహరించి బాలసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను బయటకి తీయడానికి బాలసభలు ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులు నాటక ప్రదర్శన, కథలు, నృత్యాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణారెడ్డి, శోభారాణి, కౌసల్య, బుచ్చమ్మ, వెంకటేశ్వర్లు, వందేమాతం ఫౌండేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



## రెచ్చిపోతున్న వీధికుక్కలు

**పట్టించుకోని అధికారులు..**

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 3 : మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో వీధికుక్కల దాడులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. వీటి నివారణకు సరైన చర్యలు తీసుకోవాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నెలరోజుల క్రితం గ్రామంలో వీధికుక్కల దాడిలో ఓ చిన్నారి బాలుడు గాయపడి మృతిచెందాడు. అలాగే, చిన్నారులు, వృద్ధులు, ఇతరులను విచక్షణా రహితంగా దాడిచేసి గాయపరిచినప్పటికీ గ్రామంలోని అధికారులు పట్టించుకోకపోవటంతో పాటు ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామానికి కేటాయించిన ప్రత్యేకాధికారి మాత్రం ఈ గ్రామంవైపు కన్నెత్తికూడా చూడటంలేదు. వీధికుక్కల దాడులను నివారించేందు కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలుమార్లు కోరినప్పటికీ పట్టించుకోవటం లేదని, గ్రామంలో వెంటనే వీధికుక్కలను నివారించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**వీధికుక్కలను వెంటనే నివారించాలి**

కొన్ని రోజులుగా రాయపోల్ గ్రామంలో వీధికుక్కల దాడులు పెరిగిపోతున్నాయి. వీటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకపోయినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. గ్రామంలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తూ దాడులకు పాల్పడుతున్నాయి. వెంటనే వీధికుక్కలను నివారించాలి.

- మూర్తి జంగారెడ్డి, గ్రామస్తుడు

## పీఆర్‌టీయూ మండల కమిటీ ఎన్నిక

నందిగామ,సెప్టెంబర్03: పీఆర్‌టీయూ నందిగామ మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పెద్దమురు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీహరి, అసోసియేట్ అధ్యక్షులుగా జ్ఞానేశ్వర్‌రెడ్డి, మహిళా ఉపాధ్యక్షులుగా శివలింగమ్మ, కార్యదర్శిగా స్వర్ణలత ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, వీర మల్లేశ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సభ్యులను సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 3: డిగ్రీ ప్రవేశాలకు దోస్త్ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4నుంచి 9వరకు దోస్త్ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుని కాలేజ్ ఆప్షన్లను ఇచ్చుకోవాలన్నారు. ఈ నెల 11తరువాత విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఈ నెల 11నుంచి 13వరకు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని, 12, 13న సీటు వచ్చిన కళాశాలలో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇంటింటికీ కుటుంబ నిర్ధారణ సర్వే

ఆమనగల్లు, సెప్టెంబర్ 3: మండలంలోని రుణమాఫీ అందని రైతుల వివరాలను సేకరిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని మేడిగడ్డతండా మరియు శంకర్ కొండ తండా గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రుణమాఫీ కాని రైతుల కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్, ఫొటోలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా ఏవో శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించి రుణమాఫీ అందని రైతుల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు ప్రభావతి, నికిత, భూదేవి, రైతులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

యాచారం, సెప్టెంబర్3: తెలంగాణ ఉద్యమకారులకు 200 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని కోరుతూ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేశ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామల, నాయకులు అజయ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

యాచారం, సెప్టెంబర్3: దేశవ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య అన్నారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల వైద్యాధికారిణి రాజ్యలక్ష్మికి మంగళవారం ఆశ వర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ..ఆశ వర్కర్లకు రూ.26,000ల కనీస వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పీఎఫ్, ఈఎస్ఐలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశ వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వీరి సమస్యలు పరి